www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 190 | ఆదివారం | 01 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## ఫుట్ పాత్ లపై ఆక్రమణల తొలగింపు



3

# ఎవరు అడ్డొచ్చినా ఆగదు



- భూసేకరణ చేయకుండానే ప్రాజెక్టులు కట్టారా?
- ఉద్యోగాలిచ్చి.. అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా
- కేసీఆర్ ఎవరినీ కలవలే.. రేవంతన్నా అంటే పలుకుతున్నా
- రైతు సదస్సు ముగింపు సభలో సీఎం రేవంత్‌రెడ్డి

తొలిఅడుగు, మహబూబ్‌నగర్ : రైతులు బీఆర్ఎస్ పన్నిన ఉచ్చులో పడొద్దని, ఆ పార్టీ నేతలు చెప్పే మాయమాటలు నమ్మి కేసుల పాలు కావొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూసేకరణ చేయకుండా పరిశ్రమల ఏర్పాటు ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. చరిత్రలో ఎక్కడా భూసేకరణ చేయనట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వారి హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌కు భూసేకరణ చేయలేదా? అని నిలదీశారు. ఆ సమయంలో తాము కూడా ఇలాగే దాడులు చేసేలా ప్రజలను రెచ్చగొడితే ప్రాజెక్టులు కట్టేవారా? అని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోపే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత దేశంలో తమకే దక్కిందన్నారు. శనివారం.. మహబూబ్‌నగర్ సమీపంలోని అమిస్తాపూర్ వద్ద మూడు రోజులుగా జరుగుతున్న రైతు పండుగ ముగింపు ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న రూ.2 లక్షల రుణమాఫీ కింద రూ.2747 కోట్లను విడుదల చేశారు. భూత్పూరు మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన రైతులకు లాంఛనంగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా 2


## సవతి కూతురుపై అత్యాచారం



### ఒక వ్యక్తికి 141 ఏళ్లు జైలు శిక్ష

తొలిఅడుగు, తిరువనంతపురం: ఒక వ్యక్తి సవతి కూతురుపై పలు ఏళ్లుగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. విచారణ జరిపిన ఫాస్ట్ ట్రాక్ కోర్టు నిందితుడికి 141 ఏళ్లు జైలు శిక్ష విధించింది. 2

## దమ్ముంటే నిరూపించండి



తొలిఅడుగు, హైదరాబాద్ : గురుకులాల్లో జరుగుతున్న ఘటనల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందనే అనుమానం ఉందని... ఆయన ఒక మాఫియాను నడిపించారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత 2

## ఫెంగల్‌పై తుఫాన్ సీఎం చంద్రబాబు ఆదేశాలు



తొలిఅడుగు, అమరావతి : వేగంగా దూసుకొస్తున్న ఫెంగల్ తుఫాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విపత్త నిర్వహణ 2

## నా జన్మధన్యమైంది



తొలిఅడుగు, సిద్దిపేట: చిన్నపిల్లలకు గుండె సంబంధిత అన్ని శస్త్ర చికిత్సలు అందించే హార్ట్ సెంటర్‌గా కొండపాక సత్యసాయి సంజీవని కార్డియాలజీ, రీసెర్చ్ ఇన్స్‌స్టిట్యూట్ మారనుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. 2

## బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయం



తొలిఅడుగు, కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఒక ఆసుపత్రి కీలక నిర్ణయం తీసుకున్నది. బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయబోమని స్పష్టం చేసింది. పొరుగు దేశం లోని మైనారిటీ హిందువులపై దాడులు, భారత దేశ జెండాను అవమానించడాన్ని తీవ్రంగా 2

## రండి.. మీ అనుమానాలను నివృత్తి చేస్తాం




2

తొలిఅడుగు, న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేస్తోన్న విషయం తెలిసిందే. ఎన్నికల్లో తీవ్ర

## ఏపీలో ఒకరోజు.. ముందుగానే పెన్షన్



తొలిఅడుగు, అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ ఫించన్ల పంపిణీ జోరుగా సాగుతోంది. రేపు(డిసెంబర్ 1) ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఫించన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఈరోజు ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఫించన్ల పంపిణీ కార్యక్రమం షురూ అయ్యింది. ఆయా నియోజకవర్గాల్లో 2

## సచివాలయ ఉద్యోగుల సంఘం పేరు మార్పు!



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం పేరును డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ సంఘంగా మార్చుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. సచివాలయ సంఘంలో పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని, 2024 డిసెంబరులోగా ఎన్నికలు నిర్వహించాలని తీర్మానం చేశారు. మూడు సంవత్సరాల కంటే తక్కువ సర్వీసు ఉండే ఉద్యోగులు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. డిసెంబరు 2న సమావేశమై ఎన్నికల షెడ్యూల్‌పై నిర్ణయం చర్చిస్తామని అధికారులు తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో మరో హిందూ పూజారి అరెస్ట్



తొలిఅడుగు డెస్క్ : బంగ్లాదేశ్‌లో నిరసనల నేపథ్యంలో మరో హిందూ పూజారిని అరెస్టు చేశారు. పూజారి 2

## సవతి కూతురుపై అత్యాచారం

మొదటిపేజీ తరువాయి
కేరళలోని మలప్పురం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తమిళనాడుకు చెందిన కుటుంబం పని కోసం కేరళకు వలస వచ్చింది. అయితే 2017 నుంచి 2020 వరకు సవతి తండ్రి సవతి కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె తల్లి ఇంట్లో లేనప్పుడు ఆ బాలికపై అత్యాచారం చేసేవాడు. కాగా, బాధిత బాలిక ఈ విషయాన్ని తన స్నేహితురాలికి చెప్పింది. ఆమె సూచనతో సవతి తండ్రి అకృత్యాలను తల్లికి వివరించింది. దీంతో 2021లో ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో సవతి తండ్రిని అరెస్ట్ చేశారు. పోక్సో చట్టంతోపాటు, ఐపీఎస్, జువెనైల్ జస్టిస్ చట్టాల్లోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. 2022లో బెయిల్‌పై విడుదలైన ఆ వ్యక్తి సవతి కుమార్తెపై మళ్లీ లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదుతో అతడిపై మరో కేసు నమోదైంది. మరోవైపు మంజేరి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ఈ రెండు కేసులపై విచారణ జరిపింది. నవంబర్ 29న జడ్జి అష్రఫ్ ఏఎం తీర్పు ఇచ్చారు. సవతి కుమార్తెపై ఏళ్లుగా అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని దోషిగా నిర్ధారించారు. పోక్సో, జువెనైల్ జస్టిస్ చట్టాలతోపాటు ఐపీసీలోని పలు సెక్షన్ల ప్రకారం రెండు కేసుల్లో మొత్తం 141 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు. కాగా, అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు కావాలని కోర్టు పేర్కొంది. దీంతో ఆ వ్యక్తి గరిష్ఠంగా 40 ఏళ్ల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. అలాగే దోషికి రూ.7.85 లక్షల జరిమానా కూడా కోర్టు విధించింది. బాధితురాలికి ఈ నష్టపరిహారం అందించాలని ఆదేశించింది.

## బంగ్లాదేశ్‌లో మరో హిందూ పూజారి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి
శ్యామ్ దాస్ ప్రభును ఆ దేశ పోలీసులు ఛటోగ్రామ్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇస్కాన్ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఆధ్యాత్మిక నేత చిన్మయ్ కృష్ణ దాస్‌ను అరెస్ట్ చేసిన కొద్ది రోజులకే ఈ సంఘటన జరిగినట్లు పేర్కొన్నాయి. జైలులో ఉన్న చిన్మయ్ కృష్ణ దాస్‌ను కలిసేందుకు శ్యామ్ దాస్ ప్రభు వెళ్లినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎలాంటి వారెంట్ లేకుండానే ఆయనను అరెస్టు చేసినట్లు ఇస్కాన్ ప్రతినిధి, కోల్‌కతా వైస్ ప్రెసిడెంట్ రాధారామన్ దాస్ తెలిపారు. 'మరో బ్రహ్మచారి శ్రీ శ్యామ్ దాస్ ప్రభును ఈ రోజు ఛటోగ్రామ్ పోలీసులు అరెస్టు చేశారు' అని ఎక్స్‌లో శుక్రవారం పేర్కొన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లోని రాజధాని ఢాకా, ఛటోగ్రామ్‌తో సహా పలు ప్రాంతాల్లోని హిందువులు నిరసనలు చేపట్టారు. చిన్మయ్ కృష్ణ దాస్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు చిన్మయ్ కృష్ణ దాస్ బెయిల్‌ను ఛటోగ్రామ్ కోర్టు మంగళవారం నిరాకరించింది. ఈ నేపథ్యంలో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణల్లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సైఫుల్ ఇస్లాం మరణించాడు. ఈ లాయర్ హత్యకు సంబంధించి బంగ్లాదేశ్ పోలీసులు ఇప్పటి వరకు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. మైనారిటీ హిందూ కమ్యూనిటీకి చెందిన 46 మంది వ్యక్తులపై కేసు నమోదు చేశారు. కాగా, శుక్రవారం ఛటోగ్రామ్‌లో మూడు హిందూ ఆలయాలను ఒక గుంపు ధ్వంసం చేసింది.


ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ కృష్ణ కాన్షియస్‌నెస్ (ఇస్కాన్) మాజీ సభ్యుడు, హిందూ పూజారి చిన్మయ్ కృష్ణ దాస్‌ను దేశద్రోహం కేసులో ఆ దేశ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. దీంతో ఆయన అరెస్ట్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్

## ఫెంగల్‌పై తుఫాన్ సీఎం చంద్రబాబు ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి
శాఖ, జిల్లా కలెక్టర్లు, సీఎంఓ, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియల్ టైంలో అంచనా వేసి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచనలు జారీ చేశారు. తుఫాన్ కారణంగా ఆకస్మిక వరదలు వస్తాయనే సమాచారం నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ టీంను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ముందు నుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయాత్తం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశించారు. తుఫాన్‌పై ధాన్యం రైతులు ఆందోళనగా ఉన్నారని, నిర్దిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు చేరవేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

## బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయం

మొదటిపేజీ తరువాయి
పరిగణిం చినట్లు పేర్కొంది. మానిక్‌తలా ప్రాంతంలోని జేఎన్ రే ఆసుపత్రి అధికారి సుభ్రాంషు భక్త్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఈ రోజు నుంచి నిరవధిక సమయం వరకు బంగ్లాదేశ్ రోగులను చికిత్స కోసం చేర్చుకోబోమని మేం నోటిఫికేషన్ జారీ చేశాం. భారతదేశం పట్ల వారు చూపిన అవమానాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో భారత్ ముఖ్యమైన పాత్ర పోషించిందని సుభ్రాంషు భక్త్ గుర్తు చేశారు. అయినప్పటికీ భారత్ వ్యతిరేక భావాన్ని వారు ప్రదర్శిస్తున్నారని, త్రివర్ణ పతాకాన్ని అవమానించారని విమర్శించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై అకృత్యాలకు నిరసనగా నగరంలోని ఇతర ఆసుపత్రులు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోవాలని సుభ్రాంషు భక్త్ పిలుపునిచ్చారు. బంగ్లాదేశీయులకు చికిత్స చేయకూడదన్న తమ నిర్ణయానికి ఇతర ఆసుపత్రుల మద్దతు ఉంటుందని తెలిపారు. అలాగే ఇతర ఆసుపత్రులు కూడా ఇలాంటి చర్యలు తీసుకుంటాయని తాము ఆశిస్తున్నామని అన్నారు.

## నా జన్మధన్యమైంది

మొదటిపేజీ తరువాయి
ఈ ఇన్‌స్టిట్యూట్‌ను ట్రస్టు సభ్యులు శ్రీనివాస్, కేవీ రమణాచారితో కలిసి హరీష్‌రావు ఇవాళ(శనివారం) సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ... ఈ ఆస్పత్రిలో ఈ నెల 23వ తేదీన చిన్నారుల గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు ప్రారంభమయ్యాయని హరీష్‌రావు తెలిపారు.

ఇప్పటి వరకు 18 మంది చిన్నారులకు విజయవంతంగా ఆస్పత్రి వైద్యులు శస్త్ర చికిత్సలు నిర్వహించారని కొనియాడారు. శస్త్ర చికిత్సలు అయిన పిల్లల తల్లిదండ్రులను, ఆస్పత్రి వైద్యులను పలకరించి, పిల్లల ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఇది చాలా అద్భుతమైన రోజని.. ప్రజా జీవితంలోచాలా కార్యక్రమాలు చేస్తుంటామని.. కానీ ఈ రోజు ఇక్కడ ఆపరేషన్ జరిగి, గిఫ్ట్ ఆఫ్ లైఫ్ పొందిన పిల్లలను చూసి తన జన్మధన్యమైందని వ్యాఖ్యానించారు. ఇంత పెద్ద ప్రభుత్వాలు చేయలేని పనిని ఈ సంస్థ చేస్తుందని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డల గుండె జబ్బులకు శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని చెప్పారు. దేశంలో ఈ ఆస్పత్రి ఐదోదని.. చుట్టుపక్కల రాష్ట్రాల ప్రాంతాలకు ఇది వరమని అన్నారు. గుండె జబ్బులకు సంబంధించి చికిత్సకు రూ. 5 లక్షల వరకూ ఖర్చు అవుతుందని హరీష్‌రావు తెలిపారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది నిజంగా సంజీవని లాంటిదేనని ఉద్ఘాటించారు. ఇంతకంటే గొప్ప పని ఏముంటుందని అన్నారు. సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ పేదల ఆశీస్సులు పొందారన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులు ఇచ్చే కోట్ల రూపాయల ఆఫర్లను కాదని, ఇక్కడ సేవ చేస్తున్న వైద్యులు ఎంతో గొప్పవారని ప్రశంసించారు. వైద్య విద్య చదివిన వైద్యులు.. వారి చదువును పేదల సేవకు అందిస్తున్నారని చెప్పారు. ఇక్కడ వైద్యం పొందిన చిన్నారులు తాము డాక్టర్లమై ఇక్కడే ఉచిత వైద్య సేవలందిస్తామని చెబుతున్నారని.. స్ఫూర్తి ఇదని కొనియాడారు. ఇక్కడి విద్యాలయం ఒక యూనివర్సిటీగా మారాలని సూచించారు. ఇక్కడి ఆస్పత్రిలో నయం కానిది ఏదైనా ఉంటే దేశంలో అది ఎక్కడా నయం కాదని చెప్పారు. ఆరు రోజుల్లో 18 మంది పిల్లలకు గుండె ఆపరేషన్లు చేసి వారికి పునర్ జన్మనిచ్చి వారిని ఆనందంగా ఇంటికి పంపుతున్నారని చెప్పారు. మధుసూదనాచారి, సత్యసాయి వారు ఈ ప్రాంతానికి ఇచ్చిన వరం ఇదని హరీష్‌రావు తెలిపారు.

## మీ అనుమానాలను నివృత్తి చేస్తాం

మొదటిపేజీ తరువాయి
అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సహా అగ్ర నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇక ఈ అంశంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఈసీకి లేఖ రాశారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారంటూ పోలింగ్ డేటాలోనూ తేడాలున్నాయని లేఖలో ప్రస్తావించారు. వ్యక్తిగతంగా హాజరై తమ అనుమానాలు తెలియజేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాసిన లేఖపై ఈసీ తాజాగా స్పందించింది. ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయని తెలిపింది. కాంగ్రెస్ నేతల చట్టపరమైన ఆందోళనను తాము పరిశీలిస్తామని హామీ ఇచ్చింది. వారికి ఫలితాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తామని తెలిపింది. ఈమేరకు డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రతినిధులు రావాలని ఆహ్వానించింది. ప్రతినిధుల బృందం అనుమానాలు విన్న తర్వాతే రాతపూర్వకంగా సమాధానం ఇస్తామని ఈసీ స్పష్టం చేసింది. కాగా, ఇటీవలే వెల్లడైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విపక్ష మహా వికాస్ అఘాడీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసింది. కూటమిలోని బీజేపీకి 132, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. విపక్ష కూటమిలోని కాంగ్రెస్‌కు 16, శివసేన (యూబీటీ) 20, ఎన్సీపీ (ఎస్పీ) 10 స్థానాల్లో మాత్రమే గెలుపొందాయి.

## ఏపీలో ఒకరోజు ముందుగానే పెన్షన్

మొదటిపేజీ తరువాయి
ప్రజాప్రతినిధులు కూడా ఫించన్ల పంపిణీలో పాల్గొని లబ్దిదారులకు ఫించన్లను అందజేస్తున్నారు. పలు చోట్ల వర్షాలు పడుతున్నప్పటికీ ఫించన్ల పంపిణీ మాత్రం ఆగడం లేదు. జోరు వానలోనూ నేతలు పెన్షన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అనుకున్న విధంగానే ఈరోజు పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, ఆయా వ్యాధుల చేత బాధింపబడేవారు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ ముందస్తు ఏర్పాట్లను ప్రభుత్వం చేసింది. అయితే శనివారం పెన్షన్ పొందని వారికి డిసెంబరు 2న అందజేయనున్నారు.

## దమ్ముంటే నిరూపించండి

మొదటిపేజీ తరువాయి
ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ సవాల్ విసిరారు. దమ్ము ఉంటే తన మీద విచారణకు ఆదేశించాలని ఛాలెంజ్ చేశారు. ఏ విచారణకైనా తాను సిద్ధమని అన్నారు. శనివారం ఏబీఎన్‌తో ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. దమ్ముంటే తన మీద విచారణకు ఆదేశించాలని చెప్పారు. తన విద్యార్థులు గురుకులాల్లోనే కాదని.. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉంటారని గుర్తుచేశారు. రూ. 99 కోట్లు కాదని.. రూ. 999 కోట్లు పేద విద్యార్థుల కోసమే ఖర్చు పెట్టానని స్పష్టం చేశారు. 'ప్రభుత్వం మిది ...నిఘా వ్యవస్థలు మీ చేతిలోనే ఉన్నాయి' అని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అనుకుంటే నేరుగా తన మీద విచారణ చేయించవచ్చు అని తెలిపారు.

## ఎవరు అడ్డొచ్చినా ఆగదు

మొదటిపేజీ తరువాయి
ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో 2 కోట్ల ఎకరాల భూమి ఉందని, కేవలం 1300 ఎకరాలు సేకరించి.. పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇద్దామనుకుంటే. అమాయక గిరిజనులను అడ్డుపెట్టుకొని లగచర్లలో మంటలు రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌పై, అధికారులపై దాడి చేసే వరకు వివాదం చేశారని ధ్వజమెత్తారు. రైతులు భూములు ఇస్తే తానేమైనా చాపలా చుట్ట చుట్టుకొని కొండారెడ్డిపల్లికో, హైదరాబాద్‌కో తీసుకుపోతానా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని, హరీశ్‌రావు, కేటీఆర్‌లకు ఫామ్‌హౌసలు ఉన్నాయని తెలిపారు. రైతుకు భూమి తల్లి లాంటిదని, భూసేకరణలో కొంత నష్టం జరిగినా.. రూ.10 లక్షలు కాకపోతే రూ.20 లక్షల చొప్పున ఇస్తానన్నారు. సంతకం పెట్టి ఇంటికి తెచ్చి ఇస్తారని, సహకరించాలని కోరారు. ఇంటికో ఉద్యోగం వస్తే ఒక తరం రాతే మారిపోతుందని తెలిపారు. ఎవరు అడ్డొచ్చినా, ఆటంకాలు సృష్టించినా.. తనను ఆశీర్వదించిన కొడంగల్‌కు పరిశ్రమలు తీసుకెళ్లి తీరతానని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. అక్కడి యువతకు 25 వేల ఉద్యోగాలు ఇచ్చి అభివృద్ధి చేసుకుంటానని, తనను ఆదరించి, ఆశీర్వదించిన ప్రాంతం రుణం తీర్చుకుంటానని ప్రకటించారు. నల్లమలలో పులులను, మృగాలను చూసిన తనకు మానవ మృగాలంటే భయం లేదని వ్యాఖ్యానించారు. "మొసలికన్నీరు కారుస్తున్న హరీశ్‌రావ్.. మల్లన్నసాగర్‌లో బీఆర్ఎస్ అరాచకాలను భరించలేక చితి పేర్చుకొని సజీవ దహనమైన రైతు మల్లారెడ్డి ఇంటికి పోదామా?" అని రేవంత్ ధ్వజమెత్తారు. పనిచేసే క్రమంలో తాము చేసింది చెప్పుకోవడం మరిచిపోయామని, కష్టపడి పనిచేయడం తప్ప.. పాలమూరు బిడ్డలకు ఏమీ తెలియదని వ్యాఖ్యానించారు.

## చైన్‌మెన్ మజీబ్ ఖాన్ పదవి విరమణ

**- శుభాకాంక్షలు తెలిపిన సహ ఉద్యోగులు**



తొలిఅడుగు, పటాన్ చెరు: సంగారెడ్డి జిల్లా సర్వే భూ కొలతలు విభాగంలో 1992 నుండి చైన్‌మెన్‌గా పారదర్శకమైన సేవలను అందించిన మజీబ్ ఖాన్ శనివారం నాడు పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా సర్వే భూమికొలతలు,రికార్డుల కార్యాలయం ఉద్యోగులు అతడిని సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా కలిసి పనిచేస్తున్న సహ ఉద్యోగులు ముజీబ్ ఖాన్ పదవి విరమణతో భావోద్వేగానికి లోనయ్యారు.

## పత్తి గోదాంలో భారీ అగ్ని ప్రమాదం



మేడ్చల్, తొలిఅడుగు, : పత్తి గోదాంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోసాయిగూడలో జరిగింది. ఈ ఘటనలో రూ.కోట్ల విలువ చేసే పత్తి కాలిబూడిదైంది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం%ౌ%పూడూరు పంచాయతీ పరిధిలో ఉన్న గోసాయిగూడలో ఉన్న ప్రైవేట్ గోదాంలో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సేకరించిన పత్తిని నిల్వ ఉంచారు. గతేడాది ఈ గోదాంను సీసీఐ అద్దెకు తీసుకొని, ఆదిలాబాద్ నుంచి పత్తిని ఇక్కడికి తరలించారు. శనివారం మధ్యాహ్నం గోదాంలో ఉన్న గేట్‌కు వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదశాత్తు మిరుగులు ఎగిరొచ్చి పత్తి మీద పడటంతో మంటలు అంటుకున్నాయి. కొద్ది సేపట్లోనే మంటలు వ్యాపించి, ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. మంటల వేడికి గోదాం గోడలు దెబ్బతిని, పై కప్పు కూలింది. ఆ పక్కనే రసాయన గోదాంలు కూడా ఉండటంతో స్థానికులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన అగ్నిమాపక శకటాలను పంపించారు. ఒకటి, రెండు వాహనాలతో మంటలు అదుపులోకి రాలేదు. దీంతో మల్కాజిగిరి, చర్లపల్లి తదితర ప్రాంతాల నుంచి ఆరు ఫైరింజన్లను రప్పించారు. 40 మంది సిబ్బంది మూడు, నాలుగు గంటల పాటు శ్రమించి, మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పక్కన ఉన్న గోదాంలకు మంటలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే పత్తి గోదాంలో అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే అందులో పని చేసే కార్మికులు వెంటనే అప్రమత్తం కావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. దాదాపు రూ.52 కోట్ల నష్టం జరిగినట్టు సమాచారం.

# ఫుట్ పాత్ లపై ఆక్రమణల తొలగింపు

తొలిఅడుగు, శేరిలింగంపల్లి: ప్రధాన రహదారిలో రవాణాకు అంతరాయం కలిగించేలా అలాగే పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను శనివారం అధికారులు తొలగించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. హెచ్ సీ యు






డిపో నుంచి గుల్మోహర్ కూడలి వరకు సుమారు రెండు కిలో మీటర్ల వరకు ఫుట్ పాత్ లపై ఉన్న 40కి పైగా చిరు వ్యాపార దుకాణాలను తొలగించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఇకపై ప్రతీ శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ, టీపీఎస్ రవీందర్, జిషాన్, తదితర అధికారులు ఉన్నారు.

## కేసీఆర్ మూవీ టీమ్ కు రవీందర్ యాదవ్ అభినందనలు

- హీరో రాకేష్ కు ప్రత్యేకంగా సన్మానం
- రాకేష్ చాలా కష్టపడి పైకి వచ్చారు
- ఎంతో మంది నటులకు రాకేష్ సినిమా స్ఫూర్తిగా నిలుస్తుంది
- రేవంత్ పాలనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారాసదే అధికారం
- బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



తొలిఅడుగు, శేరిలింగంపల్లి: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా కేసీఆర్ సినిమాను తెరపైకి తీసుకు వచ్చిన జబర్దస్త్ కమెడియన్, హీరో రాకేష్ ను భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా సన్మానించారు. సినిమా చూస్తున్నంత సేపు రాకేష్ అతని టీమ్ పడిన కష్టం మనకు కనిపిస్తుందన్నారు. కేసీఆర్ పాలనను సినిమాలో చూపించిన తీరు అద్భుతమని కొనియాడారు. మన ఇంట్లో పిల్లోడు లేదా మన ఊరిలో ఉండే ఓ కుర్రోడి కథలా అనిపిస్తుందని చెప్పారు. థియేటర్స్ లో సినిమా చూసిన ప్రతీ ఒక్కరూ రాకేష్ సినిమాలో చూపించిన కేసీఆర్ పాలనను గుర్తు చేసుకున్నారన్నారు. అలాగే చిత్ర యూనిట్ పై ప్రశంసలు కురిపించారు. జబర్దస్త్ ద్వారా పాపులర్ అయినా రాకేష్.. రీసెంట్ గా కేసీఆర్ ( కేశవా చంద్ర రమావత్) అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. చిన్న చిన్న స్టేజ్ షోల దగ్గర నుంచి ఇప్పుడు ఓ సినిమాకు నిర్మాతగా నటుడిగా మారి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని రవీందర్ యాదవ్ కొనియాడారు. తెలంగాణలో మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. రేవంత్ పాలనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని వెల్లడించారు. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా పేదల జీవితాలను బుగ్గిపాలు చేసే నిర్ణయాలతో రోడ్డుమీద పడేసేలా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, సీఎం అవుతారని రవీందర్ యాదవ్ అన్నారు. కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలు సంబురంగా ఉంటే... రేవంత్ రెడ్డి పాలనలో సబ్బండ వర్గాలు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఏడాది లోపే కాంగ్రెస్ సర్కారు ప్రజల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదురు అవుతుందని అన్నారు. ప్రజల కష్టాలపై బీఆర్ఎస్ ముందుండి పోరాడుతుందని ఆయన అన్నారు.

## నిరాదరణకు గురైన చిన్నారులను తీర్చిదిద్దాలి


తొలిఅడుగు, హైదరాబాద్ :సమాజంలో నిరాదరణకు గురైన చిన్నారులకు విద్య, వసతి, రక్షణ, అనువైన వాతావరణం కల్పించి ప్రోత్సహించాలని హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా అన్నారు. శనివారం సైదాబాద్‌లోని రాష్ట్ర బాలల సంక్షేమం, సంస్కరణల శాఖ (జువైనల్ హోం డిపార్టుమెంట్) ఉప సంచాలకులు డాక్టర్ మిర్జా రజాక్ అలీ బేగ్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు, సత్కార సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనాధ, వీధి బాలలకు వసతి, విద్య, మానసిక పరివర్తనలో మార్పులు తీసుకొచ్చి వారిని ప్రోత్సహించాలన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు సరైన మార్గంలో నడుచుకున్నప్పుడే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చిన్నారుల హక్కుల పరిరక్షణతోపాటు వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జువైనల్ చిన్నారుల కోసం మిర్జా బేగ్ చేసిన సేవలు వారి ఉజ్వల జీవితానికి ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని రాష్ట్ర బాలల సంక్షేమం, సంస్కరణల శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ అన్నారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ కిస్మత్ కుమార్, సుకుమార్, రాంచంద్రమూర్తి, కేశవులు, ఉప సంచాలకులు చర్వాక్, నవీన్‌కుమార్, గోపీకుమార్, జ్వాల, నాగేశ్వర్‌రావు, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ లో జరిగిన రేవంత్ రెడ్డి రైతు పండగ సభలో పాల్గొన్న

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల
- మంత్రి తుమ్మల ను కలిసిన కొత్వాల తో పాటు చైర్మన్లు

తొలి అడుగు, పాల్వంచ, నవంబర్ 30 : మహబూబ్ నగర్ లో శనివారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు పండగ సభలో, పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాల చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సభలో రైతుల సంక్షేమానికి పలు పథకాలు ప్రారంభించారు. సుమారు 3 లక్షల మంది రైతులకు 4 వ విడత రుణమాఫీ ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 54,280 కోట్లు ఖర్చు చేసిన రైతు ప్రభుత్వం అని అన్నారు. మంత్రి తుమ్మల ను కలిసిన కొత్వాల తో పాటు పలువురు చైర్మన్లు రైతు పండగ సందర్భంగా మహబూబ్ నగర్ లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాల చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు లతో పాటు పలు జిల్లాల చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు.



## విద్యుత్ ఘాతానికి గురై ఆవు మృతి



తొలి అడుగు పరవాడ నవంబర్ 30 : పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ అరబిందో యూనిట్ 16 దగ్గరలో సృజన ఇంజనీరింగ్ వర్క్స్ కంపెనీకి ఆనుకొని ఉన్న కొత్తగా ఏర్పాటు చేసినటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ఎటువంటి భద్రత ఏర్పాట్లు చేయకపోవడం వలన శనివారం విద్యుత్ ఘాతానికి గురై ఒక ఆవు మృతి చెందింది. ఇది పూర్తిగా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగిందని ,కావున వెంటనే అధికారులు దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. అలాగే బాధితులకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నారు.

## చలో మహబూబ్ నగర్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు



తొలిఅడుగు, నవంబర్ 30 కల్వకుర్తి నియోజకవర్గం : కడ్తాల్ మండలం నుండి రైతు పండుగ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు బయలు దేరారు. కార్యకర్తలు సీనియర్ నాయకులు అందరు కలిసి మండలం నుండి బయలు దేరారు. జిల్లా లో నిర్వహిస్తున్న రైతు పండుగ బహిరంగ సభకి భారీ ఎత్తున బయలుదేరారు. అందులో భాగంగా వంపుగూడ చల్లంపల్లి ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్. చల్లా సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ:

- మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

తొలిఅడుగు, నవంబర్ 30 కల్వకుర్తి నియోజకవర్గం : కడ్తాల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ సర్కారు రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తూ రైతులకు నయా పైసా న్యాయం చేయకుండా రైతు పండగ చేయడం హాస్యాస్పదంగా ఉందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ సర్కార్ రైతుల కోసం చేస్తుంది రైతు పండగ కాదని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే దండగా అని ఆయన మండిపడ్డారు. రైతు పండగ కోసం రైతులు ఎవ్వరూ రావడానికి ఇష్టపడట్లేదని తమను నమ్మించి నట్టేట ముంచిన రేవంత్ సర్కార్ పై దుమ్మెత్తి పోస్తున్నారని ఫైర్ అయ్యారు. కడ్తాల్ మండల కేంద్రంలో రుణమాఫీ కానీ రైతులతో సెల్ఫీలు దిగి రేవంత్ సర్కార్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని తెలిపారు. రైతులకు రుణమాఫీ కాలేదని, రెండు పంటలు పండించిన ఇంతవరకు రైతుబంధు రాలేదని మండిపడ్డారు. దీనికి తోడు పాడి రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని తెలిపారు. అధికారంలోకి రావడం కోసం రేవంత్ రెడ్డి మాట్లాడినవన్నీ బ్రోకర్ మాటలేనని అధికారంలో వచ్చినంక కూడా అదే బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. పండగ రాకముందే పండగ చేసుకోవడం కాదని రైతులకు ఏమిచ్చినవో చెప్పి తర్వాత పండగ చేసుకోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో తాము దిగిన సెల్ఫీలను చూసి అయినా రేవంత్ సర్కార్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు. రైతు పండగ కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు ఎవరు రావడానికి సుగుముఖంగా లేరని రైతు పండుగకు రావాలని ఏవోలు రైతులను బతిమిలాడుకుంటున్నారని తెలిపారు. అది కెసిఆర్ అధికారంలో ఉండంగా రైతులకు ఒక్క పిలుపు ఇస్తే లక్షలాది సంఖ్యలు వచ్చేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి సులోచన సాయిలు భాగ్యమ్మ జంగయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు మంగళపల్లి నరసింహ అశోక్ మహేష్ రామచంద్రయ్య రవి శ్రీను కుమార్ జంగయ్య హంజాద్ మోబిన్ చందు శ్రీశైలం జగన్ సక్రు నరేష్ యాదయ్య రాములు శ్రీశైలం రామచంద్రి కృష్ణ శ్రీకాంత్ అంజి సుదర్శనమ్మ ఎల్లయ్య గౌరమ్మ మల్లయ్య దేవుల పుల్లయ్య నాయకులు తదితరులు రైతులు పాల్గొన్నారు.





## ఆంజనేయ స్వామి దేవాలయం లో సత్యనారాయణ వ్రతాలు:



తొలి అడుగు, నవంబర్ 30 అమనగల్ : అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో జంగారెడ్డి పల్లి దగ్గర శ్రీ అంతరింతుర కొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భజన కార్యక్రమం స్వాములకు బిక్ష పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పబ్బు పరమేష్ . దుడ్డు ఆంజనేయులు యాదవ్, రాజు. రవీందర్, రామచంద్రయ్య. మల్లేష్ తిరుపతి నరసింహ. శ్రీశైలం విజయ్. శ్రీశైలం. మహేష్ నారాయణ కుమార్ ఆనంద్ కృష్ణ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ దండెం నర్సిరెడ్డి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, నవంబర్ : 30 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామానికి చెందిన సీనియర్ సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ దండం నర్సిరెడ్డి మరణించారు. వారి మృతదేహంపై సిపిఎం జెండాను కప్పి మౌనం పాటించి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ చిన్నతనంలో పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై కందాల రంగారెడ్డి నాయకత్వంలో టేకుల సోమారం, పహిల్వాన్ పురం, రెడ్ల రేపాక ఏదుళ్ళగూడెం, పొద్దుటూరు లాంటి అనేక గ్రామాల్లో పేదలకు భూములు పంచాలని గీత కార్మికులకు తాడిచెట్లు ఇవ్వాలని దొరలు భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలు నశించాలని అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొని తన జీవితం చివరి వరకు సిపిఎం పార్టీ జెండాను వదలకుండా పనిచేసిన గొప్ప వ్యక్తి దండం నర్సిరెడ్డిని వారి యొక్క స్ఫూర్తిని ఆదర్శాన్ని తీసుకొని భవిష్యత్తులో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, వాకిటి వెంకటరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు రేకల లక్ష్మీనారాయణ, చీర్క శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, టేకుల సోమారం సిపిఎం శాఖ కార్యదర్శి చేగూరి నగేష్, నాయకులు రేపాక ముత్యాలు, బందారపు ధనంజయ్య, పలుసం లింగం, ఉండాడి పాపయ్య, కొమ్ము స్వామి, ఏటెల్లి నరసింహ, గుమ్మడి యాదిరెడ్డి, వనగంటి చంద్రయ్య, బందారపు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# రైతు పండుగకు బయలుదేరిన మండల రైతులు

**- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో బయలుదేరిన రైతులు**



**తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, నవంబర్ : 30** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండుగకు మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో రైతు పండుగకు బయలుదేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం కాకముందే వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వంగా రైతుల మదిలో చిరకాలం పేరు ఉండేలా చేసిన మన రేవంత్ రెడ్డి సర్కార్. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి హామీలను అమలు చేస్తూ రైతులకు 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ, రైతులు పండించే సన్న వడ్లకు 500 బోనస్, రైతు బీమా, పచ్చి రొట్టె ఆయిల్ ఎరువు తయారీకి, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం రైతులు పండించే ధాన్యంను మార్కెఫెడ్ ద్వారా ధాన్యం కొనుగోలు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, రైతు పెట్టుబడి సహాయం, వ్యవసాయ రంగానికి సంబంధించిన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం కోసం, ఆయిల్ ఫామ్ సాగుకు రైతులకు సబ్సిడీ, అంశాలపై రైతు పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు రైతు పండుగను విజయవంతం చేయాలని మండలంలోని రైతులు అధిక సంఖ్యలో బయలుదేరి రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, రైతు కన్వీనర్ మామిడి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్, పులిపల్పుల రాములు, కొత్త వెంకటేశం, నారగోని పాండు, ఎస్.కె. రసూల్, మండలంలోని వివిధ గ్రామాల రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# ప్రమాదకరంగా మారిన కల్వర్టు

**- కల్వర్టును పట్టించుకోని అధికారులు**




**తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, నవంబర్ : 30** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబటి పోస్ట్ ఆఫీస్ దగ్గర ప్రమాదకరంగా ఉన్న కల్వర్టును పట్టించుకోని నాధుడే లేక రహదారి వెంబటి గత ఐదు ఆరు సంవత్సరాలుగా ప్రమాద అంచునున్న కల్వర్టు పై కప్పు లేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని రహదారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులకు , వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను ప్రజలని ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని సంబంధిత అధికారులని గ్రామపంచాయతీ అధికారులని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



**తొలిఅడుగు, నవంబర్ 30 కల్వకుర్తి నియోజకవర్గం :** కడ్తాల్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామిని దర్శించికున్న డిసిసిబి గంప వెంకటష్ గుప్తా కార్తీక మాసం ముగింపు శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కురుమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అధికారులు వెంకటేష్ గుప్తకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ప్రవీణ్ కుమార్, ఈవో మోహన్ రెడ్డి లు గంప వెంకటేష్ గుప్తాను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకొని సన్మార్గంలో పయనించాలన్నారు. ఆయన వెంట కురుమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో కే మురళి, శ్రీనివాసరెడ్డి, రాజేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండాలి



**తొలిఅడుగు,జంగారెడ్డిగూడెం ,నంబర్ 30:** వాతావరణం మార్పుల తో అధికారులందరూ ప్రజలకు అందుబాటులో శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యం తరలింపులో రైతులకు అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. చింతలపూడి నియోజకవర్గంలో ప్రతి రైతు సంతోషంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు పట్ల సచివాలయ సిబ్బంది నిత్యం పంట పొలాలపై రైతుల పండించిన ధాన్యం రవాణా తరలింపు విషయంలో రైస్ మిల్లర్లతో రైతులతో మాట్లాడి వారికి నచ్చిన విధంగా అధికారులు పనిచేయాలని తెలియజేశారు. చింతలపూడి నియోజకవర్గంలో రైతుల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా చూసుకునే బాధ్యత అధికారులు అని శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ తెలియజేశారు.

# తిక్కవానిపాలెం లో పెన్షన్ లు పంపిణీ ప్రారంభించిన సర్పంచ్ : చేపల మసేను



**తొలి అడుగు పరవాడ నవంబర్ 30 :** పరవాడ మండలం తిక్కవానిపాలెం పంచాయతీ లో గ్రామ సర్పంచ్ చేపల మసేను ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలనుండి జోరు వాన లో సైతం లెక్కచేయకుండా ఇంటింటికీ వెళ్ళి పెన్షన్ నగదును లబ్ధిదారులకు అందజేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇవాళ పెదలకు పండుగ రోజు అని అన్నారు , ఒకటో తారీకు ఆదివారం కావడంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం సీఎం చంద్రబాబునాయుడు ఘనత అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటీసి సూరాడ బంగారు రాజు ,స్థానిక మత్స్యకార నాయకులు మెరిగి రాజు,సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వార్డు మెంబరులు , తదితరులు పాల్గొన్నారు.

# తాగూర్ లేబరేటరీస్ లో ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి - సిఐటియు గనిశెట్టి



**తొలి అడుగు పరవాడ నవంబర్ 30 :** పరవాడ ఫార్మాసిటీ లోని తాగూర్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందటం, 30 మంది క్షతగాత్రులుగా వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. గనిశెట్టి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సౌకర్యాలను వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. మృతులకు కోటి రూపాయలు చెల్లించవలసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మిక శాఖ మంత్రిగా కాకుండా యజమానులు శాఖ మంత్రిగా కార్మికు కుటుంబాలకి 40 లక్షల మాత్రమే ప్రకటించడం దుర్మార్గం అన్నారు. అచ్చుతాపురం ఎసెన్షియ ఫార్మా క్షతగాత్రులకు కూడా నష్టపరిహారం ప్రకటించారని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి మృతి చెందిన కార్మికు కుటుంబాలకి కోటి రూపాయలు, గాయపడ్డ కార్మికులకు 50 లక్షలు ప్రకటించే అందజేశారని కానీ అదే ఫార్మా పరిశ్రమలకు చెందిన తాగూర్ లాబరేటరీ లో మృతిచెందిన కార్మికు కుటుంబాలకి కేవలం 40 లక్షల ప్రకటించడం ఈ చర్యని కార్మిక వ్యతిరేక చర్యగా సిఐటియు భావిస్తుందని గని శెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదకర వాయువులు పీల్చిన కార్మికులకి మెరుగైన వైద్యం అందించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ ప్రమాదంపై తగిన విచారణ చేయాలని ఇంతమంది క్షతగాత్రులు కావటానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని, ప్రమాదం జరిగిన తర్వాత కూడా తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాద తీవ్రత పెరిగి విషవాయువులు పీల్చి 30 మంది ప్రాణపాస్థితిలోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. సేఫ్టీ పరికరాలు, రక్షణ చర్యలు తీసుకుని ఉంటే ప్రమాద తీవ్రత తగ్గేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన కాకుండా యాజమాన్యాల పక్షాన నిలిచింది అని చెప్పడానికి ఈ కార్మిక శాఖ మంత్రి వైఖరి నిదర్శనం అన్నారు. కార్మికుల ప్రాణాలకు యాజమాన్యాలు ప్రాధాన్యత ఇవ్వాలని లేనట్లయితే పెద్దఎత్తున ఉద్యమిస్తామని గని శెట్టి హెచ్చరించారు. కార్మిక కుటుంబాలకి సిఐటియు అండగా ఉంటుందని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మిక కుటుంబాలకు గనిశెట్టి ధైర్యం చెప్పారు.

## ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసిన ఎన్డీఏ ప్రభుత్వం : చింతకాయల

తొలి అడుగు పరవాడ నవంబర్ 30 : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో జోరు వానాలో స్వయంగా ముత్యాలమ్మపాలెం సర్పంచ్, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మత్స్యకార నాయకులు పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు తెల్లవారుజాము నుండి ఫించన్లు పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ శ్యామసుందర్, పంచాయతీ కార్యదర్శి ,ఎంపిటిసి అర్జిల్లి దేవిరవి, మాజీ ఎంపిటిసి,చింతకాయల అమ్మోరు,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు,



చింతకాయల అప్పారావు ,డ్వాక్రా సి.ఎ లు ,అంగనవాడీ టీచర్ లు, సచివాలయం సిబ్బంది తదుపరి నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి గ్రావ్టోన్ క్వాంటా ఎలక్ట్రిక్ బైక్.. రూ.1.2 లక్షల నుంచి లభ్యం




తొలి అడుగు డెస్క్ :ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్స్ తయారీ సంస్థ గ్రావ్టోన్ మోటార్.. భారత్ మార్కెట్లోకి క్వాంటా ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ ఆవిష్కరించింది. లిథియం మాంగనీస్ ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తున్న తొలి మోటారు సైకిల్ ఇది. గ్రావ్టోన్ క్వాంటా మోటారు సైకిల్ రూ.1.2 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. బజాజ్ చేతక్, టీవీఎస్ ఐక్యూబ్, ఓలా ఎస్1, ఏథెర్ 450ఎక్స్ వంటి ఈవీ మోటారు సైకిళ్లతో గ్రావ్టోన్ క్వాంటా ఈవీ మోటార్ సైకిల్ పోటీ పడుతుంది. ఈ మోటారు సైకిల్ లో 2.78 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఏకో మోడ్ లో 125 కి.మీ, స్పోర్ట్స్ మోడ్ లో 85 కి.మీ, పవర్ మోడ్ లో 100 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ బ్యాటరీ ప్యాక్ 90 నిమిషాల్లో పూర్తిగా చార్జింగ్ అవుతుంది. గరిష్టంగా గంటకు 75 కి.మీ వేగంతో దూసుకెళ్తుంది.

## నిరుద్యోగ యువత కోసం తడికల పూడిలో ఎమ్మెల్యే బిజీబిజీ

తొలి అడుగు జంగారెడ్డిగూడెం నవంబర్ 30: తడికలపూడిలో నిరుద్యోగ యువతను ఆదుకునేలా నాలుగు మండలాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ శనివారం తెలిపారు. తడికలపూడిలోని ఒక ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉద్యోగ మేళ నిర్వహించారు. స్వయంగా ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో వారికి ఇంటర్వ్యూ తో పాటు మౌలిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. హైదరాబాదు బెంగళూరు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలను మంచి ఉద్యోగాలు లభించేలా ఆయనే స్వయంగా నిరుద్యోగుల కోసంహెచ్ఆర్ గా పనిచేస్తున్నారు.

తనను నమ్ముకున్న తన నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం ఒక్కరోజు విరామం లేకుండా పార్టీ కార్యక్రమాలతో పాటు నిరుద్యోగ విద్యార్థుల భవిష్యత్తు కోసంకోటమి నాయకులతో కలిసి ఉద్యోగమేళాలు నిర్వహిస్తున్నారు.




## బంగారం రుణాల జోరు.. ఏడు నెలల్లో 50 శాతం వృద్ధి.. ఇవీ కారణాలు..!

తొలి అడుగు, డెస్క్ : ప్రతి ఒక్కరికీ కుటుంబ అవసరాల రీత్యా అత్యవసర పరిస్థితులు వస్తాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు గానీ, సొంతిల్లు కొనుక్కోవాలని గానీ, పిల్లల విద్యావసరాలకు సరిపడా డబ్బు అందుబాటులో లేని పరిస్థితి తలెత్తవచ్చు. అటువంటి పరిస్థితుల్లో బంగారంపై రుణాలు గానీ, పర్సనల్ లోన్లు గానీ తీసుకోవాల్సి వస్తుంది. పర్సనల్ లోన్లతో పోలిస్తే బంగారంపై రుణాలు తేలిగ్గా మంజూరు కావడంతోపాటు వడ్డీ రేట్ల భారం ఎక్కువగా ఉంటుంది. బంగారం తాకట్టుపై కేవైసీ పత్రాలు సమర్పిస్తే చాలు.. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రుణాలిచ్చేస్తాయి. గతంతో పోలిస్తే బంగారం తాకట్టు రుణాలు పెరిగిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో బ్యాంకుల్లో బంగారం తాకట్టు రుణాలు 50.4 శాతం వృద్ధి చెందాయి. ఇతర పర్సనల్ లోన్ల సెగ్మెంట్లో కేవలం సింగిల్ డిజిట్ వృద్ధిరేటు నమోదు కావడం ఆసక్తి కర పరిణామం. గత మార్చి నెలాఖరు నాటికి గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,02,562 కోట్ల బంగారం రుణాలు మంజూరు



అయ్యాయి. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 18 నాటికి రూ.1,54,282 కోట్ల విలువైన బంగారం రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయి. 2023-24లో ఏప్రిల్- అక్టోబర్ మధ్య బంగారం రుణాలతో పోలిస్తే 13 శాతం, వార్షిక ప్రాతిపదికన 56 శాతం వృద్ధిరేటు నమోదైంది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్సీ).. అన్ సెక్యూర్డ్ రుణాల కంటే సెక్యూర్డ్ రుణాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో రుణ గ్రహీతలు బంగారం రుణాల వైపు మొగ్గు చూపారు. ఇదిలా ఉంటే గత ఏడు నెలల్లో ఎన్బీఎఫ్సీలకు బ్యాంకుల రుణాలు 0.7 శాతం తగ్గి రూ.1.5 లక్షల కోట్లకు చేరుకున్నాయి.


## ఉద్యోగాల సాధనకు నైపుణ్యాలు కీలకం ఎస్సీ డెవలప్మెంట్శాఖ కమిషనర్ క్షితిజ




హైదరాబాద్, తొలి అడుగు ,: ఉద్యోగాల సాధనకు నైపుణ్యాలు కీలకమని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్, కార్పొరేషన్ ఎండీ క్షితిజ ఉద్ఘాటించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సహకారంతో అనైత్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన దళిత యువతీ యువకులకు సర్టిఫికెట్లతోపాటు జాబ్ ఆఫర్ లెటర్లను అందజేశారు. అనంతరం క్షితిజ మాట్లాడుతూ దళిత యువత కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు.

## సేవల్లోనే కాదు.. వార్తల్లోనూ ఫస్ట్.. దటీజ్ రిలయన్స్..!

తొలి అడుగు , డెస్క్ : భారత బిలియనీర్ ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్.. ఆదాయం.. లాభాలు.. ఆ సంస్థకు ఉన్న మార్కెట్ విలువ గురించి తెలియని వారుండరు. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్.. దేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థ. పెట్రోలియం ఉత్పత్తుల శుద్ధి మొదలు టెలికం.. రిటైల్.. సహా పలు రంగాల్లో సేవలందిస్తున్న సంస్థ రిలయన్స్ నిత్యం వార్తల్లో ఉంటుంది. ఈ ఏడాది కాలంలో న్యూస్ స్కోర్ ర్యాంకింగ్స్లో అగ్రస్థానంలో నిలిచిందని విజికీ నివేదిక పేర్కొంది. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ కంపెనీల కంటే ఎక్కువగా వార్తల్లో రిలయన్స్ నిలిచిందని తెలిపింది. గత ఐదేండ్లుగా దేశీయ కార్పొరేట్ సంస్థల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నది. విజికే నివేదికలో రిలయన్స్కు 97.43 శాతం మార్కులు వచ్చాయి. మీడియాలో ఉన్న నాలుగు లక్షలకు పైగా కంపెనీలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా ఆధారంగా న్యూస్ స్కోరింగ్ నిర్ధారించారు. తర్వాతి స్థానాల్లో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హెచ్డీఎఫ్సీ బ్యాంక్, పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్, ఐసీఐసీఐ బ్యాంకు, జొమాటో, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టీసీఎస్, ఐటీసీ, అదానీ ఎంటర్ ప్రైజెస్ ఉన్నాయని విజికే వివరించింది.



# భానుమతి రామకృష్ణ సాక్షిగా..



తొలిఅడుగు, సినిమా : దివంగత నందమూరి హరికృష్ణ మనవడు, నందమూరి జానకిరామ్ తనయుడు నందమూరి తారక రామారావుని హీరోగా పరిచయం చేస్తూ దర్శక, నిర్మాత వైవీఎస్ చౌదరి ఓ చిత్రాన్ని నిర్మించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో తెలుగమ్మాయి వీణారావు కథానాయికగా పరిచయం అవుతున్నది. శనివారం వీణారావు ఫస్ట్ లుక్‌ని ప్రొడ్యూసర్స్ సుప్రియ యార్లగడ్డ, స్వప్న దత్‌లు లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన షో గ్లింప్స్‌లో సంప్రదాయబద్ధంగా, మోడ్రన్ అవుట్ ఫిట్స్‌లో బ్యూటీఫుల్‌గా వీణారావు దర్శనమిచ్చారు. కథ, సన్నివేశాలు, పాత్రలకు అనుగుణంగా నటించి, ప్రేక్షకుల్ని రంజింపజేయడంలో తన వంతు కృషి చేస్తానని తన అభిమాన నటి డాక్టర్ పి.భానుమతి రామకృష్ణ సాక్షిగా వీణారావు ప్రమాణం చేశారు.

తెలుగమ్మాయి వీణారావు ప్రతిభావంతురాలైన కూచిపూడి డ్యాన్సర్ అని, తెరపై అద్భుతమైన నటిగా కూడా రాణించే టాలెంట్ తనకుందని, యంగ్ చాప్ ఎన్టీఆర్ ఫస్ట్‌లుక్‌కి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన స్పందన వచ్చిందని, అలాగే వీణారావు కూడా అందరికీ నచ్చుతుందని దర్శకుడు వైవీయస్ చౌదరి ఆశాభావం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన నిర్మాతలు స్వప్నదత్, సుప్రియ యార్లగడ్డ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. త్వరలో షూటింగ్ జరుపుకోనున్న ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, సాహిత్యం: చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రమేష్ అత్తిలి, నిర్మాత: యలమంచిలి గీత, నిర్మాణం: న్యూ టాలెంట్ రోర్స్.

# సరైన కథలు వస్తే తప్పకుండా మళ్లీ సౌత్ సినిమాలో నటిస్తా'



తొలిఅడుగు, సినిమా : ప్రెగ్నెన్సీ కారణంగా షూటింగ్‌లకు దూరమైన దీపిక.. మళ్లీ కెమెరా ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇటీవలే ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు దీపిక పదుకోన్. 'జీవితం అంటే అనుభవాల సమాహారం. అందులో కొన్ని చేదుగా ఉంటే, కొన్ని తీపిగా ఉంటాయి. ప్రస్తుతం అమ్మగా తీయనైన అనుభూతిని ఎంజాయ్ చేస్తున్నాను. ఇక నటిగా నా బాధ్యతను నిర్వర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే ఓవైపు కథలు కూడా వింటున్నా. 'కల్కి2898ఏడీ' తర్వాత సౌత్ నుంచి కొన్ని ఆఫర్లు వచ్చాయి. కానీ.. నా స్థాయికి తగ్గట్టుగా అవి లేవు. అందుకే అంగీకరించలేదు. సరైన కథలు వస్తే తప్పకుండా మళ్లీ సౌత్ సినిమాలో నటిస్తా' అని తెలిపారు దీపిక పదుకోన్. ఇంకా మాట్లాడుతూ- 'నేను పారితోషికం ఎక్కువగా డిమాండ్ చేస్తున్నానని ఓ వార్త ఈ మధ్య బాగా ట్రోల్ అవుతున్నది. అందులో ఏ మాత్రం నిజం లేదు. 'కల్కి 2898ఏడీ'కి ఏకంగా పదికోట్లు తీసుకున్నానని కూడా రాసేశారు. అవాస్తవాలు ప్రచారం చేయడం వల్ల వాళ్లకు ఒరిగేదేంటో నాకైతే అర్థం కాలేదు. కథ, పాత్ర నచ్చితే.. రెమ్యునరేషన్ గురించి నేను పట్టించుకోనని నా నిర్మాతలందరికీ తెలుసు' అంటూ చెప్పుకొచ్చింది దీపిక పదుకోన్.

# మాటిచ్చింది నిజమేనట.. కానీ!



తొలిఅడుగు, సినిమా :ప్రభాస్ హీరోగా ప్రశాంత్‌వర్మ దర్శకత్వం సినిమా.. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వినపడుతున్నది. ఇందులో నిజం ఎంత? అనే విషయానికొస్తే.. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో అరడజను సినిమాలున్నాయి. వాటిల్లో రాజాసాబ్, ఫౌజీ(టైటిల్ పరిశీలనలో ఉంది) చిత్రాలు షూటింగ్ దశలో ఉన్నాయి. కల్కి-2, స్పిరిట్ చిత్రాలు ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. 'సలార్-2' చిత్రానికి ఇంకా టైమ్ ఉంది. ఇవిగాక ఇంకొన్ని కమిట్మెంట్లు పైప్ లైన్లో ఉన్నాయి. ప్రస్తుతం ప్రభాస్ అంత బిజీగా ఉన్నారు. ఇక ప్రశాంత్‌వర్మ విషయానికొస్తే.. నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ తొలి చిత్రాన్ని డైరెక్ట్ చేసే పెద్ద బాధ్యతను భుజానికెత్తుకున్నారాయన. మరోవైపు 'జై హనుమాన్' ఎలాగూ ఉంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలంటే.. ప్రభాస్‌కు ఓ ఐదేళ్లు, ప్రశాంత్‌వర్మకు ఓ రెండేళ్లు పట్టక తప్పదు. ఇక అసలు విషయానికొస్తే.. ప్రశాంత్‌వర్మతో పని చేసేందుకు ప్రభాస్ ఓకే చెప్పిన మాట నిజమే అని సమాచారం. అయితే.. అది కార్యరూపం దాల్చడానికి కొన్నేళ్లు పడుతుంది. అంతేకాదు, కాలం కూడా కలిసిరావాలి. అదన్నమాట అసలు విషయం.

# 'పుష్ప 2 ది రూల్' అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్

తొలిఅడుగు, సినిమా : డిసెంబర్ 05న విడుదలయ్యే పుష్ప 2 ది రూల్ సినిమా కోసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు యావత్ ప్రపంచం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా బుకింగ్స్ ఎప్పుడు స్టార్ట్ అవుతాయా ఎప్పుడు బుక్ చేద్దామా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. రికార్డు స్థాయిలో టికెట్స్ బుక్ అవుతున్నాయి. తాజాగా ఇండియాలో కూడా ఈ సినిమా బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. ఉదయమే నార్త్ బెల్ట్‌లో బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. తెలంగాణకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్‌ను సాయంత్రం 4.56 గంటలకు ప్రారంభించారు. ప్రస్తుతం, పేటియం, బుక్ మై షోలతో పాటు, జోమాటోకి చెందిన డిస్ట్రిక్ట్ యాప్‌లో పుష్ప అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ అయ్యాయి. మరోవైపు ఈ సినిమా టికెట్ల రేట్ల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్లలో, మల్టీప్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది. డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్లలో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది. డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్లలో రూ.20 మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దాదాపు 18 రోజులు ఈ పెంచిన రేట్లు అమలులో ఉండనున్నట్లు వెల్లడించింది. ఇక తెలంగాణ అడ్వాన్స్‌కు బుకింగ్‌కు సంబంధించి నేడు సాయంత్రం 4.56 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.




# తెలుగులో 'డా..డా'

తొలిఅడుగు, సినిమా :గత ఏడాది తమిళంలో విడుదలైన 'డా..డా' చిత్రం మంచి విజయం సాధించింది. కవిన్, అపర్ణదాస్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాను జేకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మాత నీరజ కోన తెలుగులో 'పా..పా' పేరుతో విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ప్రేక్షకుల ముందుకురానుంది. తండ్రీకొడుకుల సెంటిమెంట్‌తో రూపొందించిన ఈ సినిమా తమిళంలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిందని, ఫీల్‌గుడ్ ఎమోషన్‌గా డ్రామా మెప్పించిందని, తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అయ్యే కథ ఇదని నిర్మాత నీరజ కోన తెలిపారు. భాగ్యరాజా, వీటీవీ గణేష్, ఐశ్వర్య, ప్రదీప్‌శక్తి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జెన్ మార్టిన్, దర్శకత్వం: గణేష్ కె బాబు.



# లాన్ టెన్నిస్‌లో ఐజీపీ టీమ్‌కు స్వర్ణం



తొలిఅడుగు, హైదరాబాద్, : పోలీస్‌శాఖ, పారామిలటరీ బలగాల సిబ్బందికి సీఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 50 ప్లస్ కేటగిరీలో నిర్వహించిన ఆల్‌ఇండియా లాన్ టెన్నిస్ పోటీల్లో మల్టీజోన్-1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని టీమ్ స్వర్ణం సాధించింది. శనివారం బెంగళూరులో జరిగిన ఫైనల్లో చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణపేట ఏఆర్ అదనపు ఎస్పీ రియాజ్ జోడీ 9-6 స్కోర్ తేడాతో, ఏపీకి చెందిన డీఎస్పీలు రామ్‌కుమార్, సత్యనారాయణ ద్వయంపై విజయం సాధించింది.

# రాష్ట్ర స్థాయి రగ్బీ టోర్నీ షురూ..

మహబూబ్‌నగర్ అర్బన్, తొలిఅడుగు, : రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో 69వ ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్ర స్థాయి రగ్బీ టోర్నీని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరంజన్‌రావుతో కలిసి ఎంఈవో లక్ష్మణ్‌సింగ్ ప్రారంభించారు. ఉమ్మడి పది జిల్లాల నుంచి 200 మంది బాలబాలికలు పాల్గొని మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. ఈనెల 2వ తేదీ వరకు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో పోటీలు జరగనున్నాయి.



# జాతీయ బ్యాడ్మింటన్ చాంప్ హంసిని




తొలిఅడుగు, హైదరాబాద్, : జమ్ము కశ్మీర్ వేదికగా జరిగిన 36వ సబ్‌జూనియర్ జాతీయ బ్యాడ్మింటన్ టోర్నీలో రాష్ట్ర యువ షట్లర్ చదరం హంసిని విజేతగా నిలిచింది. శనివారం జరిగిన బాలికల అండర్-13 ఫైనల్లో హంసిని 21-17, 21-18తో బెదాగ్ని గొగోయ్(అస్సాం)పై అద్భుత విజయం సాధించింది. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన హంసిని వరుస గేముల్లో ప్రత్యర్థిని మట్టికరిపించింది. బాలుర అండర్ -13 డబుల్స్‌లో రాష్ట్ర జోడీ విదిత్‌రెడ్డి, శ్రీచేతన్ 17-21, 13-21తో యూపీ ద్వయం ఆదిత్యసింగ్, తన్మయ్ వర్మ చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఇదే టోర్నీలో బాలుర సింగిల్స్‌లో అనికేత్ దత్తా, బాలికల డబుల్స్ లో ఆర్యమ చక్రవర్తి, లక్ష్మిసాయి విజేతగా నిలిచారు. ఇదే టోర్నీలో యువ షట్లర్ భవేశ్‌రెడ్డి మూడో స్థానంలో నిలిచాడు. విజేతలను బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ గోపీచంద్, భాస్కర్‌బాబు, బల్వీర్‌సింగ్, లక్ష్మణ్, వంశీధర్ తదితరులు అభినందించారు.

# భారత్‌కు పరాభవం
# పాకిస్థాన్ చేతిలో ఓటమి

తొలిఅడుగు, దుబాయ్ : అండర్-19 యూత్ ఆసియాకప్‌లో భారత్‌కు పరాభవం ఎదురైంది. శనివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 43 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. పాక్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్యఛేదనలో యువ భారత్ 47.1 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌటైంది. నిఖిల్‌కుమార్(67) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది. ఐపీఎల్‌లో 1.10కోట్లు పలికిన 13 ఏండ్ల వైభవ్(1) ఘోరంగా నిరాశపరిచాడు. అలీ రజా(3/36), అబ్దుల్(2/46) రాణించారు. తొలుత ఓపెనర్ షహజాబ్ (159) సెంచరీకి తోడు ఉస్మాన్(60) ఆకట్టుకోవడంతో పాక్ 50 ఓవర్లలో 281/7 స్కోరు చేసింది. నాగరాజ్(3/45), ఆయూశ్(2/30) రాణించారు.




# ఈనెల 7 నుంచి సీఎం కప్

తొలిఅడుగు, హైదరాబాద్, : గ్రామీణ ప్రాంత ప్లేయర్ల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చే లక్ష్యంతో మొదలైన సీఎం కప్ టోర్నీ షెడ్యూల్ ఖరారైంది. శనివారం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మీడియా భేటిలో సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి పలు అంశాలను వివరించారు. ఈనెల 7నుంచి గ్రామస్థాయిలో మొదలై..10-12 వరకు మండల, 16 నుంచి 21 వరకు జిల్లా, 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. టోర్నీలో పోటీపడే ప్లేయర్ల కోసం గేమ్స్ మేనేజ్‌మెంట్ సిస్టం(జీఎంఎస్) ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం కల్పించారు.



# సఫారీల భారీ గెలుపు

తొలిఅడుగు, దర్బన్: శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా 233 పరుగుల తేడాతో భారీ గెలుపుతో సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. సఫారీలు నిర్దేశించిన 516 పరుగుల లక్ష్యఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 103/5తో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన లంక 282 పరుగులకు పరిమితమైంది. 11 వికెట్లు ఖాతాలో వేసుకున్న జాన్సెన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.



# ఐదో గేమ్ డ్రా

తొలిఅడుగు, సింగపూర్: ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో డింగ్ లిరెన్, గుకేశ్ మధ్య డ్రాల పరంపర కొనసాగుతున్నది. శనివారం జరిగిన ఐదో గేమ్‌లో తెల్లపావులతో బరిలోకి దిగిన గుకేశ్..లిరెన్‌తో కడదాకా పోరాడి గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. దీంతో వరుసగా రెండో డ్రా ఎదురుకావడంతో ఇద్దరు ప్రస్తుతం 2.5 పాయింట్లతో కొనసాగుతున్నారు. ఎవరైతే తొలుత 7 పాయింట్లు సాధిస్తారో వారినే ప్రపంచ టైటిల్ వరించనుంది.

